


www.aakshitha.com

People's voice

అక్షిత

జాతీయ దినపత్రిక

AKSHITHA NATIONAL DAILY

# తెలంగాణ దిక్సూచి

గురువారం | 08 | జనవరి | 2026 | పేజీలు: 08




"పేదలకు ఇళ్లు ఆత్మగౌరవం. పారదర్శకంగా ఇళ్ల పంపిణి. సూర్యాపేట జిల్లా హుజుర్ నగర్ పట్టణంలో ఇల్లు లేని నిరుపేదలకు రాష్ట్ర నీటి పారుదల,పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సంక్రాంతి కానుక ప్రకటించారు. పట్టణ శివారులోనీ రామస్వామి గుట్ట వద్ద 115 ఎకరాలలో ప్రభుత్వం నిర్మిస్తున్న 2,160 ఇళ్లను పట్టణంలోని నిరుపేదలకు పంపిణీ చేస్తున్నట్లు ప్రకటించారు.

# పారదర్శకంగా ఇందిరమ్మ ఇళ్లు

## పేదలకు ఉత్తమ్ సంక్రాంతి కానుక

### రోల్ మోడల్‌గా తీర్చిదిద్దుతా

### లాభాపేక్షకు తావివ్వొద్దు

### హుజూర్ నగర్‌లో మోడల్ కాలనీ పూర్తి



**సూర్యాపేట, అక్షిత ప్రతినిధి :** పేదలకు ఇళ్లు ఆత్మగౌరవం. పారదర్శకంగా ఇళ్ల పంపిణి. సూర్యాపేట జిల్లా హుజుర్ నగర్ పట్టణంలో ఇల్లు లేని నిరుపేదలకు రాష్ట్ర నీటి పారుదల,పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సంక్రాంతి కానుక ప్రకటించారు. పట్టణ శివారులోనీ రామస్వామి గుట్ట వద్ద 115 ఎకరాలలో ప్రభుత్వం నిర్మిస్తున్న 2,160 ఇళ్లను పట్టణంలోని నిరుపేదలకు పంపిణీ చేస్తున్నట్లు ప్రకటించారు. మార్చి చివరి నాటికి హుజుర్ నగర్ లోని రామస్వామి గుట్ట వద్ద నిర్మిస్తున్న హౌజింగ్ కాలనీని పూర్తి చేస్తామని ఆయన పేర్కొన్నారు.ఇక్కడ నిర్మిస్తున్న 2160 ఇళ్లను..మిగతా 2లో

## కళ్ళుండీ చూడలేని
# కబోదులా.. ?

### షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ధ్వజం

### కొందుర్గులో ఇంటిగ్రేటెడ్ పాఠశాల పనుల పరిశీలన

### శరవేగంగా నిర్మాణ పనులు

### ప్రతిపక్షానికి పనులు కనిపించడం లేదా ?



**షాద్ నగర్, అక్షిత ప్రతినిధి :** ఓవైపు అభివృద్ధి పనులు శరవేగంగా ముందుకు సాగుతుంటే మరోవైపు ఇంకా పనులు మొదలు కాలేదు అంటూ కళ్ళు ఉండి చూడలేని కబోదుల్లా కొందరు ..మిగతా 2లో

# ప్రగతి పనులు పట్టాలెక్కించాలే



### భూభారతితో రెవిన్యూ సమస్యలకు చెక్

### అలసత్వనీ ప్రదర్శించొద్దు

### ఉమ్మడి వరంగల్ జిల్లాల సంక్షేమం, అభివృద్ధిపై సమీక్ష

### మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి

**వరంగల్, అక్షిత బ్యూరో :** ఉమ్మడి వరంగల్ జిల్లా పరిధిలో వివిధ అభివృద్ధి కార్యక్రమాల సమీక్షపై హన్మకొండలోని సమీకృత కలెక్టరేట్ ..మిగతా 2లో

# జాతరలో భక్తులకు ఇబ్బందులు తలెత్తొద్దు

### 31 నుంచి 2 వరకు జాతర

### కలెక్టర్ వెంకటేష్ ధోత్రే

**ఆసిఫాబాద్, అక్షిత ప్రతినిధి :** జిల్లాలోని రెబ్బెన మండలం గంగాపూర్ గ్రామంలో జరగనున్న జాతర మహోత్సవంలో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా సౌకర్యాలు కల్పించాలని జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే అన్నారు. బుధవారం జిల్లాలోని రెబ్బెన మండలం గంగాపూర్ గ్రామంలో గల ఈ బాలాజీ వెంకటేశ్వర స్వామి దేవాలయ ఆవరణలో గల కార్యనిర్వహక ..మిగతా 2లో





# పకడ్బందీగా ఓటర్ల జాబితా

### పుర పోరుకు సన్నద్ధం

### ఎన్నికలకు పటిష్ట కార్యచరణ

**మహబూబ్ నగర్, అక్షిత ప్రతినిధి:** మున్సిపల్ ఎన్నికల నిర్వహణలో భాగంగా మున్సిపాలిటీ ఓటర్ జాబితాలపై వచ్చిన అభ్యంతరాలను నిర్ణీత గడువులోగా పరిష్కరించి ఎన్నికల నిర్వహణకు అవసరమైన కార్యచరణ పూర్తి చేసి సన్నద్ధంగా ఉండాలని రాష్ట్ర ఎన్నికల సంఘం కమిషనర్ ఐ.రాణి కుముదిని అన్నారు. బుధవారం తెలంగాణా రాష్ట్ర ఎన్నికల సంఘం కమిషనర్ జిల్లా కలెక్టర్ లు,స్థానిక సంస్థల అదనపు కలెక్టర్‌లు, మునిసిపాలిటీలు/మునిసిపల్ కార్పోరేషన్ల కమిషనర్ లతో రెండవ సాధారణ ఎన్నికల నిర్వహణ సన్నద్ధత పై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. మహబూబ్ నగర్ ..మిగతా 2లో

## కళ్ళుండీ చూడలేని కబోదులా.. ?

**మొదటి పేజీ తరువాయి...**

నాయకులు వ్యవహరిస్తున్నారని షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ధ్వజమెత్తారు. రంగారెడ్డి జిల్లా కొందుర్గు మండల కేంద్రంలో బుధవారం ఇంటిగ్రేటెడ్ పాఠశాల నిర్మాణ పనులను ఆయన బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శంకర్ మాట్లాడుతూ ఇక్కడ శరవేగంగా పనులు కొనసాగుతున్నాయని, సీఎం వచ్చి వెళ్లిన వెంటనే పనులు ప్రారంభమయ్యాయి అని గుర్తు చేశారు. జరుగుతున్న పనులను చూడకుండా, కనీసం తెలుసుకోకుండా శాసనమండలి సాక్షిగా కొందరు అబద్ధాలు చెప్పడం హాస్యాస్పదమన్నారు. ఇకనుంచి దేని గురించి అయినా మాట్లాడేటప్పుడు ఒక్కసారి తెలుసుకొని ప్రతిపక్షాలు మాట్లాడితే మంచిదని హితవు చెప్పారు. అసెంబ్లీ అయిన, శాసనమండలి అయిన ప్రజా సమస్యలను ప్రభుత్వం దృష్టికి తెచ్చి పనులు చేయడానికి తప్ప అబద్ధాలు ప్రచారం చేయడానికి కాదని ఈ సందర్భంగా ఆయన హితవు పలికారు. ఇంటిగ్రేటెడ్ పాఠశాల తెలంగాణ రాష్ట్రానికే అక్షర వన్నెలు తెచ్చి దేశానికే ఆదర్శంగా మారబోతుందని ఆయన కొనియాడారు. శరవేగంగా ఈ పాఠశాల పనులు పూర్తి అవుతాయని, అన్ని వర్గాల ప్రజలకు ఈ పాఠశాల అందుబాటులోకి వస్తుందని ఈ సందర్భంగా ఆయన స్పష్టం చేశారు. బాధ్యత గల ప్రతిపక్షం ప్రభుత్వానికి సరైన సూచనలు సలహాలు ఇవ్వాలని అంతేకానీ రాజకీయ లబ్ధి స్వప్రయోజనాల కోసం పాకులాడకూడదని హితవు పలికారు. నిర్మాణం పనులు జరుగుతుంటే అబద్ధాలు చెప్పడం ఎంతవరకు సమంజసం అని ఆయన ప్రశ్నించారు.

## ప్రగతి పనులు పట్టాలెక్కించాలే

**మొదటి పేజీ తరువాయి...**

కార్యాలయం (ఐడిఓసి)లోని సమావేశ మందిరంలో బుధవారం ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొని ఇందిరమ్మ ఇండ్లు, 2బీహెచ్ కె గృహాలు, భూభారతి, యూరియా, ధాన్య సేకరణ, ఎయిర్ పోర్ట్, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, ఇన్నర్ రింగ్ రోడ్డు, కాకతీయ మెగా టెక్స్టైల్ పార్క్, భద్రకాళి మాడవీధులు, సూపర్ స్పెషాలిటి హాస్పిటల్, వరద నివారణ పనులు తదితర అంశాలపై సమీక్ష నిర్వహించి త్వరితగతిన పనులు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించిన ఉమ్మడి వరంగల్ జిల్లా ఇంచార్జి, మంత్రి, రాష్ట్ర రెవిన్యూ హౌసింగ్ సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి.

ఈ సమీక్ష సమావేశంలో ముఖ్య మంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి, లోక్ సభ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య, నగర మేయర్ శ్రీమతి గుండు సుధారాణి, శాసన మండలి సభ్యులు బస్వరాజు సారయ్య, శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి, కడియం శ్రీహరి, కేఆర్ నాగరాజు, రేవూరి ప్రకాష్ రెడ్డి, దొంతి మాధవరెడ్డి, మురళీ నాయక్, గండ్ర సత్యనారాయణ, పల్లా రాజేశ్వర్ రెడ్డి కుడా చైర్మెన్ ఇనుగాల వెంకట్రామి రెడ్డి, రాష్ట్ర హౌసింగ్ పిడి విపి.గౌతం ఉమ్మడి వరంగల్ జిల్లా పరిధి లోని కలెక్టర్లు డాక్టర్ సత్య శారద, స్నేహ శబరిష్, రాహుల్, షేక్ రిజ్వాన్ బాషా, అద్వైత్ కుమార్, బల్దియా కమిషనర్ చాహాత్ బాజ్ పాయి, సంబంధిత శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## పకడ్బందీగా ఓటర్ల జాబితా

**మొదటి పేజీ తరువాయి...**



జిల్లా కలెక్టర్ కార్యాలయం వి.సి.కాన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్ లు పాల్గొన్నారు. ఇట్టి వీడియో కాన్ఫరెన్స్ లో ఈ క్రింది అంశములు చర్చించారు. తెలంగాణ మునిపాలిటీ చట్టం, 2019 లోని సవరించిన సెక్షన్ 195–ం ప్రకారం వార్డు వారీ ఓటర్ల తుది జాబితాను తేది 12న ప్రచురించవలెనని, తేది 13న పోలింగ్ స్టేషన్ల వివరాల ముసాయిదా జాబితాను ప్రచురించి వాటిని టీ–పోల్ నందు అప్–లోడ్ చేయవలెనని రాష్ట్ర ఎన్నికల సంఘం కమిషనర్ సూచించారు. 16 న పోలింగ్ స్టేషన్ల వివరాలతో పాటుగా ఫోటోతో కూడిన ఓటర్ల తుది ఓటర్ల జాబితాను వార్డులోని పోలింగ్ స్టేషన్ల వారీగా ప్రచురించవలెనని సూచించారు.పోలింగ్ నిర్వహణలో భాగంగా అవసరమగు బ్యాలెట్ బాక్సుల అంచనా, రిటర్నింగ్ అధికారుల సహాయ రిటర్నింగ్ అధికారుల, జోనల్ అధికారుల, నియామకం చేయవలసినదిగా ఆమె ఆదేశించారు. పోలింగ్ సిబ్బంది నియామకం కొరకు ఉద్యోగుల వివరములు టీ–పోల్ నందు అప్ డేట్ చేయాలని ఆమె సూచించారు. ఈ విసిలో మహబూబ్ నగర్,భూత్పూర్,దేవరకద్ర కమిషనర్ లు పాల్గొన్నారు.

# పారదర్శకంగా ఇందిరమ్మ ఇళ్లు

**మొదటి పేజీ తరువాయి...**



రాష్ట్రంలోనే రోల్ మోడల్ గా తీర్చి దిద్దుతామని ఆయన స్పష్టం చేశారు. బుధవారం సహచర రెవిన్యూ, గృహ నిర్మాణ సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డితో కలసి హుజర్ నగర్ లోని హౌజింగ్ బోర్డ్ కాలనీలో జరుగుతున్న నిర్మాణాలను ఆయన పరిశీలించారు. అనంతరం జరిగిన బహిరంగ సభలో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ హుజుర్ నగర్ పట్టణంలోని అర్హులైన నిరుపేదలకు ఇక్కడ ఇల్లు మంజూరు చేస్తామని ఆయన ప్రకటించారు.ఇందులో ఎటువంటి రాజకీయ జోక్యం ఉండదని అర్హులైన నిరుపేదలకు పారదర్శకంగా ఇల్లు మంజూరు చేయాలని ఆయన జిల్లా కలెక్టర్ తేజస్ నందాలాల్ పవార్ ను ఆదేశించారు.ఇళ్ల నిర్మాణంలో నాణ్యతా ప్రమాణాలు పాటించాలని ఇంజినీరింగ్ విభాగం అధికారులు నిశితంగా పరిశీలించాలని ఆయన అధికారులను ఆదేశించారు. పేదలకు మంజూరు చేసే ఇళ్ల నిర్మాణంలో నాణ్యత ప్రమాణాలు పాటించక పోతే చర్యలు కఠినంగా ఉంటాయని హెచ్చరించారు.ఇక్కడ నిర్మిస్తున్న ఇళ్ల కాలనీ భవిష్యత్ లో ఒక పట్టణంగా రూపాంతరం చెందనుందని ఈ కాలనీకి ప్రత్యేకంగా పాఠశాల భవనం, అంగన్ వాడి కేంద్రంతో పాటు కమ్యూనిటీ హాల్,క్రీడా ప్రాంగణం మంజూరు చేస్తున్నట్లు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ప్రకటించారు.ఈ కార్యక్రమంలో మిర్యాలగూడ శాసన సభ్యులు బిఎల్ఆర్ ,జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్,జిల్లా ఎస్పీ నరసింహ తదితరులు పాల్గొన్నారు.

**బిఆర్ఎస్ పాలనలో ఇళ్లను కుట్ర పూరితంగా నిలుపుదల...**

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో హౌసింగ్ శాఖ మంత్రిగా తాను ఉన్న సమయంలో నిరుపేదలకు ఇళ్లు కట్టించి ఇవ్వాలన్న తలంపుతో దేవాదాయ శాఖ భూములను ప్రభుత్వం ద్వారా కొనుగోలు చేసి ఇక్కడ ఇళ్ల నిర్మాణం చేపట్టామన్నారు.తరువాత అధికారంలోకి వచ్చిన బిఆర్ఎస్ పాలకులు తన మీద ద్వేషంతో కుట్ర పురితంగా ఇళ్లను నిర్మాణాలను నిలిపి వేశారని ఆరోపించారు.కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన నేపద్యంలో త్వరితగతిన పూర్తి చేసి నిరుపేదలకు అందించాలన్న తన బలమైన ఆకాంక్ష నేరవేర బోతున్నందుకు మహాదానందంగా ఉందని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు.

**హుజుర్ నగర్‌కు 5,660 ఇండ్లు మంత్రి పొంగులేటి**

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన రాష్ట్ర రెవిన్యూ,గృహ నిర్మాణ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ఇల్లు లేని నిరుపేదలకు ఇళ్లు కట్టించి ఇవ్వాలన్న బలమైన తలంపుతో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో ఇంత పెద్ద ఎత్తున ఇళ్ల నిర్మాణం చేపట్టిన మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అభినందనీయుడని కొనియాడారు.అదే సమయంలో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆకాంక్షలకు అనుగుణంగా ఇక్కడ 2,160 ఇళ్ల నిర్మాణనీ పూర్తి కావడంతో పాటు ఈ నియోజకవర్గానికి మరో 3,500 ఇళ్లు మంజూరు అయ్యాయని, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ప్రాతినిధ్యం వహిస్తున్న హుజుర్ నగర్ నియోజక వర్గానికి మొత్తం 5,660 ఇళ్లు మంజూరు కావడం ఆయన కోరుకున్న ఆకాంక్ష నెరవేరుతుందని చెప్పారు.

**వృత్తి నైపుణ్య కోర్సులతో ఉపాధి**

హుజుర్ నగర్ లో రూ.50 కోట్లతో నిర్మించిన పారిశ్రామిక శిక్షణా సంస్థ,అడ్వాన్స్ ట్రైనింగ్ సెంటర్ లలో మౌలిక సదుపాయాల కల్పనకు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి నిధులు మంజూరు చేయించి అడ్వాన్స్ ట్రైనింగ్ సెంటర్ ను ఆయన సందర్శించారు.ఈ సందర్భంగా అక్కడ వృత్తి నైపుణ్యం కోర్సులను అభ్యసిస్తున్న విద్యార్థులతో ఆయన ముఖాముఖి చర్చించినారు.ఈ సందర్భంగా విద్యార్థులు రవాణా సౌకర్యంతో పాటు బాత్రూమ్ ల ఆవశ్యకతను మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డికి వివరించారు. తక్షణమే స్పందించిన ఆయన అప్పటికప్పుడు జిల్లా కలెక్టర్ కు అదేశాలిస్తూ మౌలిక సదుపాయాల కల్పనపై దృష్టి సారించాలన్నారు.శిక్షణ పొందుతున్న 172 మంది విద్యార్థుల నుద్దేశించి ఆయన మాట్లాడుతూ వృత్తి విద్య కోర్సులను పూర్తి చేసుకున్న విద్యార్థులకు ఉపాధి అవకాశాలు కల్పిస్తామని ఆయన తెలిపారు.

**కోటి 71 లక్షల కళ్యాణ లక్ష్మీ/షాది ముబారక్ చెక్ ల పంపిణీ**

హుజుర్ నగర్ ఆర్డిఓ కార్యక్రమంలో జరిగిన కల్యాణ లక్ష్మీ/షాది ముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పాల్గొని రూ.కోటి 71 లక్షల చెక్ లను లబ్ధిదారులకు అంద జేశారు.

ఇదిలా ఉండగా హుజుర్ నగర్ పట్టణంలో నిర్మిస్తున్న డిగ్రీ కళాశాల,జూనియర్ కళాశాలతో పాటు రోడ్లు భవనాల వసతి గృహం, షాపింగ్ కాంప్లెక్స్,రోడ్లు భవనాల డివిజన్ కార్యాలయం, నీటిపారుదల కార్యాలయ భవనాల నిర్మాణాలను ఆయన పరిశీలించారు.వాటి పురోగతిని పై అధికారులను అడిగి తెలుసు కొని త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు.

# జాతరలో భక్తులకు ఇబ్బందులు తలెత్తొద్దు

**మొదటి పేజీ తరువాయి...**

అధికారి కార్యాలయంలో జాతర మహోత్సవ నిర్వహణపై ఏర్పాటు చేసిన సన్నాహక సమావేశానికి జిల్లా ఎస్పి నితిక పంత్, అదనపు ఎస్పి చిత్తరంజన్, ఆసిఫాబాద్ రాజస్వ మండల అధికారి లోకేశ్వర్ రావు, దేవాదాయ శాఖ అధికారులతో కలిసి పలు శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఈనెల 31 వ తేదీ నుండి ఫిబ్రవరి 2వ తేదీ వరకు జరిగే జాతర మహోత్సవాన్ని విజయవంతం చేయాలని, భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా ఏర్పాట్లు చేయాలని తెలిపారు. భక్తులు సులభంగా దర్శనం చేసుకునేందుకు వరుస క్రమంలో వెళ్లేలా భారీ కేడ్లు ఏర్పాటు చేపట్టాలని, జాతరకు ప్రముఖులు వచ్చే అవకాశం ఉందని, జాతరకు వచ్చే వాహనాలు, ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని తెలిపారు. పార్కింగ్ స్థలం, దుకాణ



సముదాయాలు క్రమ పద్ధతిలో ఉండే విధంగా చర్యలు చేపట్టాలని, జాతరలో పారిశుద్ధ్య పనులు ఎప్పటికప్పుడు నిర్వహించాలని, భక్తులకు త్రాగునీటికి ఇబ్బందులు లేకుండా చూడాలని తెలిపారు. రెబ్బెన నుండి గంగాపూర్ వరకు రహదారిపై దుమ్ము లేవకుండా ఇంజనీరింగ్ అధికారులు ఏర్పాట్లు చేపట్టాలని, జాతరలో విద్యుత్ కోత లేకుండా విద్యుత్ శాఖ అధికారులు పర్యవేక్షించాలని తెలిపారు. జాతరలో తాత్కాలిక మరుగుదొడ్లు, మూత్రశాలలు ఏర్పాటు చేయాలని, రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ అధికారులు భక్తుల సౌకర్యార్థం బస్సులు నడపాలని, జాతరకు వచ్చే భక్తులకు పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయాలని తెలిపారు. సింగరేణి అధికారులు జాతరకు వచ్చే భక్తుల కోసం అవసరమైన ఏర్పాట్లు చేయాలని, జాతరలో వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి వైద్య సేవలు అందించాలని తెలిపారు. జాతరను విజయవంతం చేసే విధంగా అధికారులు సమన్వయంతో కృషి చేయాలని తెలిపారు.

ఈ కార్యక్రమంలో రెబ్బెన మండల తహసిల్దార్ సూర్యప్రకాష్, మండల పరిషత్ అభివృద్ధి అధికారి శంకరమ్మ, పంచాయితీ రాజ్, వైద్య ఆరోగ్య, విద్యుత్, దేవాదాయ శాఖల అధికారులు, జాతర నిర్వహణ కమిటీ సభ్యులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పారిశుద్ధ్యం అస్తవ్యస్తం.. దోమల నివారణ చర్యలు శూన్యం..

### పారిశుద్ధ్యంపై ఫిర్యాదు చేసిన ప్రజలు

### దోమల బెడదతో ప్రజలకు తీవ్ర ఇబ్బందులు



**వలిగొండ/ అక్షిత న్యూస్:** వలిగొండ మండలంలోని పులిగిల్లతో పాటు పలు గ్రామాలలో దోమల బెడదతో ప్రజలు వేగలేకపోతున్నారు. చీకటి పడితే చాలు ముసురుతున్న దోమలతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. దోమల బెడదను తట్టుకునేందుకు ప్రజలు మస్కిటో కాయిల్స్, అగర్ వత్తులు వినియోగించాల్సి వస్తోంది. చీకటి పడితే చాలు దోమల బెడద భరించలేక పోతున్నామని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. గ్రామ అధికారులు ఎలాంటి చర్యలు చేపట్టడం లేదని ప్రజలు ఆరోపిస్తున్నారు. సాధారణంగా సాయంత్రం సమయంలో ఇంటి తలుపులు తెరిచి ఉంచుతారు. కానీ పులిగిల్లలో దోమల బెడద వల్ల తలుపులు మూసి ఉంచే పరిస్థితి నెలకొన్నది. రాత్రివేళ బయట కూర్చోవాలంటే దోమలతో ఇబ్బందిగా మారిందని స్థానికులు పేర్కొంటున్నారు. వేకువజామున పాలు పితకాలన్నా ఫ్యాన్ పెట్టుకోవాల్సి వస్తుందని పలువురు పేర్కొన్నారు. గత 20 రోజులుగా దోమల సమస్య మరింత పెరిగిందని చెబుతున్నారు.

**పారిశుద్ధ్యం అస్తవ్యస్తం..**

మండలంలోని పులిగిల్ల గ్రామంలో 12 వార్డులున్నాయి. పారిశుద్ధ్య నిర్వహణ కోసం 7మంది పైగా కార్మికులున్నారు. కానీ వ్యర్థాలను ఎప్పటికప్పుడు తొలగించక డ్రైనేజీలు దోమలకు నిలయంగా మారాయి. మరో వైపు వ్యర్థాలు నిండిపోవడంతో మురుగునీరు ఎక్కడికక్కడే నిలిచిపోతుంది. ఈ పరిస్థితి దోమల వృద్ధి కి అనుకూలంగా మారింది. కొన్ని ప్రాంతాల్లో పారిశుధ్యం అస్తవ్యస్తంగా మారింది. డ్రైనేజీలు కంపు కొడుతుండగా, దోమల బెడద రోజురోజుకు పెరుగుతోంది.



**దోమల నివారణ చర్యలు శూన్యం..**

దోమల నివారణ చర్యలు కానరావడం లేదని ప్రజలు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ఫాగింగ్ యంత్రాలున్నా వినియోగించడం లేదని విమర్శలు ఉన్నాయి. డ్రైనేజీలను ఎప్పటికప్పుడు శుభ్రం చేస్తూ బ్లీచింగ్ పౌడర్ చల్లకపోవడంతో దోమల బెడద పెరుగుతుందని పలువురు అభిప్రాయపడుతున్నారు. దోమల నివారణ కోసం పకడ్బందీ చర్యలు చేపట్టకపోవడంతో ప్రజలు అనారోగ్యం బారిన పడే పరిస్థితి నెలకొంది. ఇప్పటికైన పులిగిల్ల గ్రామ అధికారులు, పాలకవర్గం స్పందించి, తగు చర్యలు చేపట్టాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు.

# రహదారి భద్రతతో ప్రమాదాలకు చెక్

### రహదారి భద్రతా నియమాలు పాటించాలి

### జిల్లా ప్రధాన న్యాయమూర్తి బోయ శ్రీనివాసులు

**నారాయణపేట, అక్షిత ప్రతినిధి :** తెలంగాణ రాష్ట్ర న్యాయ సేవా అధికార సంస్థ ఆదేశాల మేరకు నారాయణపేట జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ ఆధ్వర్యంలో జిల్లా ప్రధాన న్యాయమూర్తి బోయ శ్రీనివాసులు వారి చాంబర్స్ లో రోడ్ సురక్ష అభియాన్-2026 గురించి కరపత్రం విడుదల చేశారు. రోడ్డు భద్రతా వారోత్సవాలు ఈ నెల జనవరి 5 నుంచి 9 వరకు  నిర్వహిస్తున్న కార్యక్రమములో భాగంగా న్యాయ సేవా అధికార సంస్థ చైర్మన్ కం జిల్లా ప్రధాన న్యాయ మూర్తి బోయ శ్రీనివాసులు, సెక్రటరీ కం సీనియర్ సివిల్ జడ్జి వింధ్యా నాయక్,ప్రిన్సిపాల్ జూనియర్ సివిల్ జడ్జ్ బి.సాయి మనోజ్,అదనపు జూనియర్ సివిల్ జడ్జి కె.అవినాష్,ట్రాఫిక్ ఎస్ఐ కృష్ణ చైతన్య హాజరయ్యారు.ఈ సమావేశానికి హాజరైన వారితో జిల్లా న్యాయమూర్తి మాట్లాడుతూ.. ఇట్టి కార్యక్రమం విజయవంతం చేయాలన్నారు. ప్రజలకు ఇట్టి వారోత్సవాలలో అవగాహన కల్పించాలని రహదారి భద్రత కార్యాచరణ పాటిస్తూ,రోడ్డు భద్రత ప్రాణాలను కాపాడుతుంది, అప్రమత్తతో మెలిగి ప్రమాదాలను నివారించాలని, అధిక వేగం తో వాహనాలను నడిపి ప్రాణాలను కోల్పోవద్దని,ప్రతి ఒక్కరు ద్విచక్ర వాహనాలు నడిపేటప్పుడు హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని, కార్లు నడిపే వారు సీట్ బెల్ట్ తప్పనిసరిగా ధరించాలని , సెల్ ఫోన్లు మాట్లాడుతూ.. వాహనాలను నడపరాదని, వాహనాలు నడిపే ప్రతి ఒక్కరూ బయటకు వెళ్లిన తమ కోసం తమ కుటుంబ సభ్యులు ఎదురు చూస్తూ ఉంటారని గమనించాలన్నారు. రోడ్డుపై వాహనాలను జాగ్రత్తగా నడిపి ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని జిల్లా ప్రధాన న్యాయ మూర్తి పేర్కొన్నారు.



# ఇందిరమ్మ ఇల్లు అర్హులందరికీ ఇవ్వాలి

### ఇంటి స్థలం లేనివారికి స్థలం కేటాయించాలి

### సీపీఎం మండల కార్యదర్శి జటంగి సైదులు




**అడవిదేవులపల్లి,అక్షిత ప్రతినిధి :** ఇందిరమ్మ ఇల్లు పథకాన్ని అర్హులైన ప్రతి కుటుంబానికి అందజేయాలని,ఇంటి స్థలం లేని పేదలకు వెంటనే ఇంటి స్థలాలు కేటాయించాలని సీపీఎం అడవిదేవులపల్లి మండల కార్యదర్శి జటంగి సైదులు డిమాండ్ చేశారు.బుధవారం మండల కేంద్రంలో ఆయన మాట్లాడుతూ పేదల గృహ సమస్యను పరిష్కరించాలనే ఉద్దేశంతో ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఇందిరమ్మ ఇల్లు పథకం అమలులో తీవ్ర లోపాలు కనిపిస్తున్నాయని అన్నారు.అర్హులైన అనేక మంది ఇప్పటికీ ఇళ్ల కోసం ఎదురు చూస్తుండగా, కొందరు అనర్హులకు లబ్ధి చేకూరుతున్న పరిస్థితి ఉందని విమర్శించారు.ప్రత్యేకంగా ఇంటి స్థలం లేక ఇబ్బందులు పడుతున్న నిరుపేద కుటుంబాలకు ప్రభుత్వ భూములను గుర్తించి వెంటనే ఇంటి స్థలాలు కేటాయించాలని డిమాండ్ చేశారు.గ్రామస్థాయిలో సమగ్ర సర్వే నిర్వహించి నిజమైన అర్హులను గుర్తించి, ఎలాంటి వివక్ష లేకుండా ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ సమస్యపై అధికారులు స్పందించకపోతే సీపీఎం ఆధ్వర్యంలో ప్రజా ఉద్యమాలు చేపడతామని జటంగి సైదులు హెచ్చరించారు.

# తెలంగాణ గిరిజన ఉప సర్పంచుల సంఘం రాష్ట్ర అధ్యక్షులుగా సురేష్ నాయక్ నియామకం...



**సూర్యాపేట , అక్షిత ప్రతినిధి :** ఇటీవలే జరిగిన గ్రామ పంచాయతీ ఎన్నికల్లో గెలిచిన ఉప సర్పంచులుగా ఎన్నిక కాబడిన సభ్యులంతా కలిసి ఏకగ్రీవంగా తెలంగాణ గిరిజన ఉప సర్పంచ్ ల సంఘం రాష్ట్ర అధ్యక్షున్ని ఏకగ్రీవంగా రాష్ట్ర నూతన అధ్యక్షులుగా బానోతు సురేష్ నాయక్ ను ఎన్నుకున్నట్లు సంఘ నాయకులు ప్రకటించారు. బుధవారం జిల్లా కేంద్రంలోని ఏఎఫ్ఓ కన్సల్టెన్సీ ఆఫీస్ నందు లంబడి విద్యార్థి సేన రాష్ట్ర అధ్యక్షులు దారావత్ బాలు నాయక్ ఆధ్వర్యంలో తెలంగాణ గిరిజన ఉప సర్పంచ్ ల సంఘం యూనియన్ సభ్యులను ఘనంగా సన్మానం నిర్వహించారు.ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా వివిధ జిల్లాల నుండి ఎన్నికైన గిరిజన ఉప సర్పంచులు తెలంగాణ గిరిజన ఉప సర్పంచ్ ల సంఘం రాష్ట్ర అధ్యక్షుని ఏకగ్రీవంగా బానోతు సురేష్ నాయక్ ను ఎన్నుకున్నట్లు చెప్పారు. అనంతరం రాష్ట్ర నూతన అధ్యక్షులుగా నియామకం అయిన బానోతు సురేష్ నాయక్ మాట్లాడుతూ తన నియామకానికి సహకరించిన గిరిజన నాయకులకు ఎల్లవేళలా రుణపడి ఉంటానని,పూర్తి స్థాయి రాష్ట్ర కమిటీలతో పాటు జిల్లా కమిటీలను కూడా త్వరలో నిర్వహించనున్నట్లు తెలిపారు.ఈ కమిటీ ద్వారా ఉప సర్పంచులకు కూడా సర్పంచుల మాదిరిగానే గౌరవ వేతనం ఇవ్వాలని ,ఆయా గ్రామాల అభివృద్ధిలో భాగస్వామ్యమై ప్రోటోకాల్ ప్రకారం ప్రభుత్వ కార్యక్రమాల్లో పాల్గొని విధంగా చట్టబద్ధత కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంఘం ఉప సర్పంచులు అనిల్ నాయక్,రవితేజ నాయక్, నాగేశ్వరావు నాయక్,విజయ నాయక్,మోహన్ నాయక్,రామ్ సింగ్ నాయక్,ఇస్లావత్ బాలు నాయక్ తదితర నాయకులు పాల్గొన్నారు.

# శాగంటి కొండయ్య పార్థివ దేహానికి కాంగ్రెస్ నేతల శ్రద్ధాంజలి

**కొండయ్య అకాల మరణానికి కాంగ్రెస్ నేతల సంతాపం**

**రాజకీయాలకు అతీతంగా బాధితులకు అండగా నిలవడమే కాంగ్రెస్ సాంప్రదాయం**

**ధైర్యం కోల్పోకుండా ముందుకు సాగాలని కుటుంబానికి మనోధైర్యం**

**మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తొడుసు లింగయ్య**



**నాగారం అక్షిత న్యూస్ :** లక్ష్మాపురంలో శాగంటి కొండయ్య మృతికి కాంగ్రెస్ నేతల ఘన నివాళులు – బాధిత కుటుంబానికి అండగా కాంగ్రెస్ పార్టీ. మండల పరిధిలోని లక్ష్మాపురం గ్రామంలో బుధవారం శాగంటి కొండయ్య తండ్రి ధర్మయ్య అనారోగ్య కారణంతో మృతి చెందడం గ్రామంలో తీవ్ర విషాదాన్ని నెలకొల్పింది. కుటుంబానికి పెద్దదిక్కుగా ఉన్న కొండయ్య అకాల మరణంతో ఆయన కుటుంబ సభ్యులు తీరని దుఃఖంలో మునిగిపోయారు. ఈ విషాద సమయంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు బాధిత కుటుంబానికి అండగా నిలిచి, తన సానుభూతిని వ్యక్తం చేశారు. మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తొడుసు లింగయ్య నాయకత్వంలో, లక్ష్మాపురం గ్రామ సర్పంచ్ గుగులోతు రవీందర్ నాయక్ ఆధ్వర్యంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ నేతలు మృతుని నివాసానికి చేరుకొని కొండయ్య పార్థీవదేహానికి పూలమాలలు వేసి ఘనంగా శ్రద్ధాంజలి ఘటించారు. కుటుంబ సభ్యులను పరామర్శించి వారి బాధను పంచుకున్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ కుటుంబ పెద్దను కోల్పోవడం అత్యంత బాధాకరమని, కొండయ్య మరణం కుటుంబానికే కాక గ్రామానికి కూడా తీరని లోటు అని అన్నారు. ఇలాంటి కష్ట సమయాల్లో రాజకీయాలకు అతీతంగా బాధిత కుటుంబాలకు అండగా నిలవడం కాంగ్రెస్ పార్టీ సంప్రదాయమని అన్నారు. మృతుని కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ ఎల్లవేళలా అండదండగా ఉంటుందని, అవసరమైన సహాయ సహకారాలు అందిస్తామని భరోసా ఇచ్చారు. కుటుంబ సభ్యులు ధైర్యంగా ముందుకు సాగాలని, పార్టీ పరంగా సాధ్యమైన ప్రతి సాహాయాన్ని అందిస్తామని నూతన కుటుంబానికి మరో ధైర్యాన్ని ఇచ్చారు. ఈ కార్యక్రమంలో శాంతినగర్ గ్రామ సర్పంచ్ షేక్ షాహినా యాకూబ్ వలి, తుంగతుర్తి నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ సోషల్ మీడియా కో– ఆర్డినేటర్ అక్బర్ పాషా, గ్రామ ఉపసర్పంచ్ గండేల లలిత రాములు, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గండేల ఉపేందర్, గ్రామ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు, ప్రస్తుత వార్డ్ మెంబర్ మల్లెపాక వెంకటయ్య, మాజీ ఉప సర్పంచ్ తడకమళ్ళ నాగమల్లయ్య, మండల యూత్ కాంగ్రెస్ నాయకులు మల్లెపాక యాకయ్య, జలగం అనిల్, గ్రామ వార్డు మెంబర్ తడకమల్ల శృతి మధు, గ్రామ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చిప్పలపెల్లి ముత్తయ్య, శాగంటి అంజయ్య, పొదిల రామ్మూర్తి, మల్లెపాక సైదులు, మల్లెపాక ఎల్లయ్య, మల్లెపాక వెంకటయ్య, కొమ్ము సైదులు, చిప్పలపెల్లి జానీ తదితరులు పాల్గొన్నారు.

## గిన్నిస్ వరల్డ్ రికార్డులో చోటు





**కాజీపేట్, అక్షిత ప్రతినిధి :** హైదరాబాద్ గచ్చిబౌలి స్టేడియంలో భారత్ ఆర్ట్స్ అకాడమీ వారు నిర్వహించిన కూచిపూడి కళా వైభవమ్-2 లో 5000 మంది కూచిపూడి కళాకారినులు పాల్గొన్నారు. అందులో కాజీపేట్ కు చెందిన సదాశ్రీ కూచిపూడి కాలక్షేత్రం చెందిన గురువు శ్రీమతి దువ్వ రేవతి శిష్యబృందం కూడా పాల్గొని గిన్నెస్ వరల్డ్ రికార్డు లో చోటు సాధించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా స్పోర్ట్స్ మినిస్టర్ వాకిటి శ్రీహరి హాజరు అయి పిల్లలు అన్ని రంగాల్లో రానించాలి అని చెప్పారు పిల్లలని ఈ రంగంలో ప్రోత్సహస్తున్న తల్లి తండ్రులను గురువులను అభినందించారు. అనంతరం గురువులకి, పిల్లలకి ప్రశంస గ్యాపికాలను అందించారు.

## ఉద్మలగిద్దలో పాడి పశువులకు ఉచిత గర్భ కోశ చికిత్స శిబిరం



**నారాయణపేట,అక్షిత ప్రతినిధి:** జిల్లా పశువైద్య, పశు సంవర్ధక శాఖ సహకారంతో జిల్లా పశుగణాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో ఉద్మల గిద్ద గ్రామనీలో పాడిపశువులలో ఉచిత గర్భకోశ వ్యాధుల చికిత్స శిబిరం నిర్వహించారు. ఇట్టి కార్యక్రమాన్ని గ్రామ సర్పంచ్ శ్రీమతి సత్యమ్మ గోపాల్ ప్రారంభించారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవలని జిల్లా పశువైద్యాధికారి డా.బి.ఈశ్వర్ రెడ్డి కోరారు.

పశువులలో గర్భకోశ సంబంధిత వ్యాధులు,కృత్రిమ గర్భధారణ పై రైతులకు డా.శ్రీనివాస్ అవగాహన కల్పించడం జరిగింది.ఈ కార్యక్రమానికి సూపర్ వైసర్ ఉత్తేజ్ కుమార్, గోపాలమిత్రలు భీంశప్ప, కనకప్ప, నర్సీములు, రైతులు పాల్గొన్నారు.

## విద్యార్థినులకు కరాటే శిక్షణ



**కొడిమ్యాల, అక్షిత న్యూస్ :** మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఈ జనవరి నుండి కరాటే శిక్షణ తరగతులు ప్రారంభమయ్యాయి. కరాటే ఇన్స్ట్రక్టర్ బి. శ్రావణి మాట్లాడుతూ..ప్రభుత్వ పాఠశాలల్లోని విద్యార్థినులకు వారి ఆత్మరక్షణ కోసం ప్రభుత్వం ప్రతియేటా శిక్షణ తరగతులను నిర్వహిస్తుందని అన్నారు. కరాటే నేర్చుకోవడం కోసం విద్యార్థినిలు ఎంతో ఆసక్తి చూపుతున్నారని అన్నారు.

## చైనా మాంజా విక్రయిస్తే కఠిన చర్యలు

**కోస్గి ఎస్సై బాలరాజు**





**నారాయణపేట,అక్షిత ప్రతినిధి:** జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ ఆదేశాల మేరకు కోస్గి మండల కేంద్రంలో చైనా మాంజా విక్రయాలను అరికట్టేందుకు కోస్గి ఎస్సై బాలరాజు ఆధ్వర్యంలో కోస్గి పోలీసులు ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు.

ఈ సందర్భంగా మండల కేంద్రంలోని వివిధ పతంగులు (గాలిపటాలు) అమ్మే షాపులలో విస్తృతంగా తనిఖీలు చేపట్టి, చైనా మాంజా నిల్వలు ఉన్నాయా లేదా అనే విషయాన్ని పరిశీలించారు. చైనా మాంజా వల్ల మనుషులకు, ముఖ్యంగా చిన్నారులకు, వాహనదారులకు, పక్షులకు తీవ్ర ప్రమాదం వాటిల్లే అవకాశముందని ఎస్సై బాలరాజు తెలిపారు.

చైనా మాంజా విక్రయాలు, నిల్వలు,వినియోగం పూర్తిగా నిషేధించబడినవని స్పష్టం చేస్తూ, నిబంధనలకు విరుద్ధంగా చైనా మాంజా అమ్మినట్లయితే చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన వివిధ షేపుల యాజమానులకు కౌన్సిలింగ్ నిర్వహిస్తూ హెచ్చరించారు. వ్యాపారులు ఎలాంటి నిషేధిత వస్తువులను విక్రయించకుండా సహకరించాలని సూచించారు. భవిష్యత్తులో కూడా ఇటువంటి తనిఖీలు నిరంతరం కొనసాగిస్తామని, ఎక్కడైనా చైనా మాంజ విక్రయిస్తే అట్టి సమాచారాన్ని పోలీసులకు తెలియజేయాలని ఎస్సై విజ్ఞప్తి చేశారు.

## డిజిటల్ కంటెంట్ స్టడీ మెటీరియల్స్ సద్వినియోగం చేసుకోవాలి

**జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్**



**మహబూబ్ నగర్, అక్షిత ప్రతినిధి:** డిజిటల్ కంటెంట్ స్టడీ మెటీరియల్స్‌ను విద్యార్థులు పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లు నర్సింహ్మారెడ్డి సూచించారు. పదవ తరగతిలో ఉత్తమ ఫలితాలు సాధించి, ప్రతిష్ఠాత్మక ఐఐటి విద్యాసంస్థలో ప్రవేశాలు సాధించాలని ఆయన విద్యార్థులకు పిలుపునిచ్చారు. మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి ఆదేశాల మేరకు మహబూబ్‌నగర్ గ్రామీణ మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలు కోటకదిర, మణికొండ, రాంచంద్రాపూర్, కోడూరు, గాజులపేట, ధర్మాపూర్, ఫత్తేపూర్ గ్రామాలలో పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు ఆత్మీయ కానుకగా డిజిటల్ కంటెంట్ స్టడీ మెటీరియల్స్‌ను ఆయన పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, పదవ తరగతి నుంచే స్పష్టమైన లక్ష్యాన్ని నిర్దేశించుకొని క్రమశిక్షణతో చదివితే ఐఐటి వంటి ఉన్నత విద్యాసంస్థల్లో ప్రవేశం సాధ్యమవుతుందని అన్నారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంత విద్యార్థులు ఎలాంటి వెనుకంజ వేయాల్సిన అవసరం లేదని, సరైన మార్గదర్శకత్వం, నిరంతర సాధన ఉంటే గొప్ప ఫలితాలు సాధించవచ్చని ఆయన పేర్కొన్నారు. ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు ఆధునిక డిజిటల్ కంటెంట్ అందుబాటులోకి రావడం వల్ల పదవతరగతి ఫైనల్ పరీక్షలకు ఎంతో మేలు జరుగుతుంది అని తెలిపారు. విద్యార్థులు ఈ స్టడీ మెటీరియల్స్‌ను సమర్థవంతంగా వినియోగించి పదవ తరగతిలో అత్యుత్తమ ఫలితాలు సాధించాలని సూచించారు. ఆత్మీయ కానుకగా అందించిన మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డికి ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. విద్యాభివృద్ధే సమాజాభివృద్ధికి పునాది అని, పేద విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడమే లక్ష్యంగా ఇలాంటి కార్యక్రమాలు కొనసాగిస్తామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు మల్లు జగదీశ్వర్ రెడ్డి, కృష్ణయ్య, నర్సింహులు, రాజు గౌడ్, నాయకులు శ్రీనివాస్ రెడ్డి, వెంకట్ రాములు, రవీందర్, ఉపాధ్యాయులు, గ్రామ పెద్దలు, విద్యార్థులు పాల్గొన్నారు.

# సాయుధ పోలీసుల పనితీరు అభినందనీయం

**వరంగల్ సిపి**



**వరంగల్, అక్షిత ప్రతినిధి :** వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో నేరాల నియంత్రణతో పాటు శాంతి భద్రతల పరిరక్షణలో సాయుధ పోలీసుల పనతీరు అభినందనీయమని వరంగల్ పోలీస్ కమిషనర్ తెలిపారు. వార్షిక తనిఖీల్లో భాగంగా వరంగల్ పోలీస్ కమిషనర్ బుధవారం సిటి ఆర్మ్డ్ రిజర్వ్ విభాగాన్ని తనిఖీ చేసారు. ఈ ఉదయం పోలీస్ పరేడ్ మైదానంకు చేరుకున్న వరంగల్ పోలీస్ కమిషనర్‌కు ఆర్మ్డ్ రిజర్వ్ పోలీస్ అధికారులు పుష్పగుచ్ఛాలను అందజేసి స్వాగతం పలికారు.

ఈ సందర్భంగా సాయుధ పోలీసులు నిర్వహించిన పోలీస్ పరేడ్‌ను పోలీస్ కమిషనర్ తిలకించారు. అనంతరం పోలీస్ కమిషనర్ సిబ్బందికి అయుధాలపై వున్న పరిజ్ఞానం, వాటిని వినియోగించే పద్దతులు, సిబ్బంది నిర్వహించే అయుధ పరేడ్, వ్యాయామం,యోగా మొదలైనవి పరిశీలించిన ఈ విభాగాల్లో ప్రతిభ కనబరిచిన సిబ్బంది క్షేత్ర స్థాయిలోనే రివార్డులను ప్రకటించారు. వీటితో పాటు పోలీసు కమిషనర్



డాగ్ స్క్వాడ్, బాంబ్ డిస్పోజబుల్, మోటార్, అయుధగారం విభాగాల పనితీరును క్షేత్ర స్థాయిలో పరిశీలించి సిబ్బంది పనితీరును సిపి సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు.

**ఆకట్టుకున్న రుద్రమ వుమెన్స్ స్పెషల్ పోలీస్ ఫోర్స్ విన్యాసాలు**

వరంగల్ పోలీస్ విభాగం ఏర్పాటయిన అనంతరం వరంగల్ కమిషనరేట్ విభాగంలో వరంగల్ పోలీస్ కమిషనర్ అదేశాలతో మొట్టమొదటి సారిగా రుద్రమ ఉమెన్ స్పెషల్ పోలీస్ ఫోర్స్ విభాగం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ విభాగంలో పనిచేసే మహిళలు పురుషులతో సమానంగా ప్రత్యేకంగా కంమాండో తరహలో శిక్షణ పూర్తి చేయడంతో పాటు, అన్ని దేహదారుధ్య శిక్షణ, అయుధ శిక్షణలో ఈ రుద్రమ ఉమెన్స్ పోలీస్ స్పెషల్ ఫోర్స్ విభాగం మహిళా పోలీసుల పనితీరును పోలీస్ కమిషనర్ పరిశీలించారు. ఈ సందర్బంగా ఉమెన్ స్పెషల్ ఫోర్స్ సిబ్బంది తమ కళ్ళకు గంతలు కట్టుకోని వారికి ఇచ్చిన అయుధాలను విడదీయడంతో పాటు, తిరిగి వాటిని జోడిరచడం లాంటి విన్యాసాలను తిలకించిన పోలీస్ కమిషనర్ రుద్రమ ఉమెన స్పెషల్ పోలీస్ ఫోర్స్ సిబ్బందిని అభినందించడంతో పాటు వారికి రివార్డులను ప్రకటించారు.

ఈ తనిఖీల అనంతరం పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ పోలీస్ అధికారులు, సిబ్బంది అప్పగించిన విధులు సమర్ధవంతంగా పూర్తి చేయాలని, శాఖపరంగా సిబ్బంది ఏదైన సమస్యవుంటే తన దృష్టికి తీసుకరావాలని తెలియజేసారు.

ఈ తనిఖీల్లో అదనపు డిసిపిలు సురేష్‌కుమార్, శ్రీనివాస్,రవి, ట్రైనీ ఐపిఎస్ మనిషా నేహ్రా, ఏసిపిలు నాగయ్య, సురేంద్ర, ఆర్.ఐ స్పర్జన్ రాజ్, సతీష్,శ్రీధర్,చంద్రశేకర్‌తో పాటు ఆర్.ఎస్.ఐలు ఇతర పోలీస్ అధికారులు సిబ్బంది పాల్గోన్నారు.

# డిస్ట్రిక్ట్ మేజిస్ట్రేక్ ని మర్యాద పూర్వకంగా కలిసిన కలెక్టర్



**సూర్యాపేట , అక్షిత ప్రతినిధి :** సూర్యాపేట జిల్లా కోర్టు భవనంలో జిల్లా ప్రధాన న్యాయమూర్తి (డిస్ట్రిక్ట్ జడ్జి) లక్ష్మీ శారదను బుధవారం జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా జిల్లాలో న్యాయ వ్యవస్థకు సంబంధించిన పలు అంశాలపై వారు చర్చించారు. జిల్లా కలెక్టర్ జడ్జికి పూల మొక్కను అందజేసి అభివృద్ధి అలాగే పాలనలో న్యాయ విభాగం సహకారంపై సంతోషం వ్యక్తం చేశారు.

# కోతులను పట్టించండి సారూ..

**గ్రామ సభలో గ్రామ ప్రజల ఆవేదన**

**కోతులతో భరించలేకపోతున్నాం**

**రసా బాసగా గ్రామసభ**

**వలిగొండ /అక్షిత న్యూస్:** మండలంలోని గ్రామాల్లో కొత్త సర్పంచ్లతో పాలకవర్గాలు కొలువుదిరాయి. అలాగే నూతనంగా గ్రామసభలు సైతం నిర్వహించాయి. రెండున్నర సంవత్సరాలనుంచి తమ చెప్పుకోవడానికి ఎవరూ లేక ఇబ్బందులు పడ్డ ప్రజలు గ్రామ సభలో ఏకంగా తమ సమస్యలను వెలిబుచ్చారు. ప్రధానంగా కోతులతో తీవ్రమైన ఇబ్బందులను ఎదుర్కొంటున్నామంటూ వాటిని ఎలాగైనా తరిమికొట్టాలని అధికారులను గ్రామ సర్పంచ్ ఉప సర్పంచ్లను ప్రజలు వేడుకున్నారు.

**అంబేద్కర్ విగ్రహ నిర్మాణానికి కలెక్టర్ నోటీసులు**

పులిగిల్లలో గ్రామ సభ ప్రారంభం కాగానే మొదట్లో గ్రామ కార్యదర్శి సైదులు గ్రామం ప్రధాన కూడలిలో నిర్మిస్తున్న అంబేద్కర్ విగ్రహానికి అనుమతులు లేవని, వాహనాల రాకపోకలకు ఇబ్బందిగా ఉండడంతో గ్రామ ప్రజలు కలెక్టర్కు ఫిర్యాదు చేయగా నోటీసులు పంపించారని కార్యదర్శి తెలిపారు. ఇందుకోసం నిర్మాణాన్ని ఆపేయాలని




కార్యదర్శి తెలుపగా 15 రోజులు సమయం ఇవ్వాలని నిర్మాణ కర్తలు విన్నవించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పల్లెర్ల అనూష ఉపసర్పంచ్ వడ్డేమాన్ దేవేందర్ మాజీ సర్పంచ్ కొమ్మిడీ లక్ష్మారెడ్డి,మాజీ ఎంపీటీసీ బండారు ఎల్లయ్య, పాశం స్వామి, బుగ్గ మనోజ్ బుగ్గ బీరప్ప,జక్కడి చంద్రారెడ్డి,వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# కోదాడ మండల సర్పంచుల ఫోరం అధ్యక్షుడిగా కొత్తా గురవయ్య...





**కోదాడ అక్షిత ప్రతినిధి:** కోదాడ మండల సర్పంచుల ఫోరం అధ్యక్షుడిగా చిమిర్యాల గ్రామ సర్పంచ్ కొత్తా గురవయ్యను బుధవారం ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. కోదాడ పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు తుమాటి వరప్రసాద్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించిన కోదాడ మండల సర్పంచుల సమావేశంలో ఈ ఎన్నిక జరిగింది. ఈ సమావేశంలో మండలంలోని 16 గ్రామాల సర్పంచులు ఏకగ్రీవంగా మద్దతు తెలుపుతూ కొత్తా గురవయ్యను ఫోరం అధ్యక్షుడిగా ఎన్నుకున్నారు. అనంతరం తోటి సర్పంచులు ఆయనను ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా కొత్తా గురవయ్య మాట్లాడుతూ, మండల అభివృద్ధి, గ్రామ సమస్యల పరిష్కారం కోసం అందరితో కలిసి పనిచేస్తానని తెలిపారు. సర్పంచుల ఐక్యతతో ప్రజల సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లేందుకు కృషి చేస్తానని అన్నారు.ఈ కార్యక్రమంలో మండలంలోని సర్పంచులు, గువ్వల శిరీష, పోతురాజు సత్యనారాయణ, దొంతగాని అప్పారావు, కాసాని సంధ్య ,బల్గూరి స్నేహ, బాదావత్ హాజీ, మందుల నాగయ్య, లిక్కి గురవమ్మ, పాలకి సురేష్ ,అల్స కాని భవాని, భానోతు ఝాన్సీ, ధారావతు బాబ్జి నాయక్, రావుల భవాని, గంగిరెడ్డి తులసమ్మ, పి కుటుంబరావు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# సిపిఆర్ పై ప్రతి ఒక్కరికి అవగాహన ఉండాలి

**ఎంఈఓ సురేష్ రెడ్డి**



**బీబీనగర్ /అక్షిత న్యూస్:** బీబీనగర్ మండలంలో కొండమడుగు గ్రామంలో రెడ్ క్రాస్ జిల్లా కమిటీ వారిచే విద్యార్థులకు ఉపాధ్యాయులకు సి పి ఆర్ గురించి అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన మండల విద్యాధికారి సురేష్ రెడ్డి మాట్లాడుతూ ప్రస్తుత పరిస్థితులలో గుండెకు సంబంధించిన వ్యాధులు ఎక్కువ కావడం వలన సీపీఆర్ అనేది అత్యవసరమని అన్నారు. విద్యార్థులు యువకులు,ప్రతి ఒక్కరు సిపిఆర్ పై అవగాహన పెంచుకోవడం ప్రస్తుతం ఎంతో అవసరమని తెలిపారు.కార్యక్రమ నిర్వాహకులు రెడ్ క్రాస్ జిల్లా కమిటీ డైరెక్టర్ డాక్టర్.శేక్ హమీద్ పాష మాట్లాడుతూ ప్రతి మనిషికి ఆకస్మికంగా అవసరం పడే ఈ సిపిఆర్ ద్వారా వైద్య సేవలు అందించవచ్చు అని అన్నారు. ప్రస్తుత పరిస్థితులలో ప్రతి మనిషికి హార్ట్ స్ట్రోక్ రావడం అనేది సాధారణం అయిపోయింది అని అటువంటి పరిస్థితుల్లో సిపిఆర్ ద్వారా మనిషిని బ్రతికించే అవకాశాలు ఎక్కువగా ఉంటాయని అన్నారు. విద్యార్థులు చదువుతోపాటు ఇలాంటి వైద్య అవసరాలపై అవగాహన పెంచుకోవాలని సూచించారు. మోట కొండూరు పి.హెచ్.సి మెడికల్ ఆఫీసర్ డాక్టర్ విజయ్ కుమార్ సీపీఆర్ చేసే విధానాన్ని తెలియజేస్తూ విద్యార్థులచే ప్రాక్టీస్ కూడా చేయించడం జరిగింది.పాఠశాల ప్రధానోపాధ్యాయులు జి.ఉమాదేవి ఇట్టి కార్యక్రమానికి అధ్యక్షత వహించగా, రెడ్ క్రాస్ సభ్యులు మంచాల అనిల్ కుమార్,పాఠశాల ఉపాధ్యాయ బృందం, తదితరులు పాల్గొన్నారు.

## ఈవియంల భద్రతకు పటిష్ట చర్యలు

**జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి**



వనపర్తి, అక్షిత ప్రతినిధి : ఈ.వి.యం గోదాముకు భద్రత విషయంలో కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. వనపర్తి మండల తహసిల్దార్ కార్యాలయం వెనుకభాగంలో ఉన్న ఈ.వి.యం గోదాం నెలవారి తనిఖీల్లో భాగంగా బుధవారం జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి, ఆర్డీఓ సుబ్రమణ్యం తో కలిసి ఈ వి.యం ల భద్రతను పరిశీలించారు. పోలీస్ భద్రత, సి.సి. టివిల తో ఉన్న భద్రతను పరిశీలించారు. పోలీస్ బందోబస్తు ఎలా ఉంది, విధుల నిర్వహణ పై అడిగి తెలుసుకున్నారు. ఈ.వి.యం. ల భద్రత పై ఎప్పటికప్పుడు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. ఆర్డీఓ సుబ్రమణ్యం, తహసిల్దార్ రమేష్ రెడ్డి, సెక్షన్ ఇంచార్జిలు తదితరులు ఉన్నారు.

## వృద్ధులు,దివ్యాంగుల సమస్యలను వెంటనే పరిష్కరించండి

**జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి**



మహబూబ్ నగర్,అక్షిత ప్రతినిధి: వృద్ధులు, దివ్యాంగుల సమస్యలను వెంటనే పరిష్కరించి, వారికి తెలియజేయాలని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి అధికారులను ఆదేశించారు.జిల్లా కలెక్టర్ కార్యాలయం లో ప్రతి సోమవారం జరిగే సాధారణ ప్రజావాణి కి రాలేక ఇబ్బందులు పడుతున్న వృద్ధులు,దివ్యాంగుల సౌకర్యార్థం ప్రతినెల మొదటి బుధవారం స్థానిక అర్బన్ తహిసిల్దార్ కార్యాలయంలో నిర్వహించిన ప్రత్యేక ప్రజావాణి కార్యక్రమంలో ఆమె వృద్ధులు, దివ్యాంగుల నుండి వారు ఎదుర్కొంటున్న సమస్యల పై దరఖాస్తులను స్వీకరించి సంబంధిత అధికారులకు ఎండార్స్ చేస్తూ పరిష్కారం చేయాలని ఆదేశించారు. ఇందులో తనకు గృహజ్యోతి పథకం వర్తింపజేయాలని ఒక దివ్యాంగుడు కోరగా, తనకు ఇల్లు లేదని ఇందిరమ్మ ఇళ్ల కేటాయించాలని ఒక వృద్ధుడు కోరాడు. వికలాంగులకు కమ్యూనిటీ భవనం ఏర్పాటు చేయాలని వికలాంగుల సంఘం విజ్ఞప్తి చేసింది. అంతకు ముందు జిల్లా సంక్షేమ శాఖ అధికారిణి జరీనా బేగం గతంలో వచ్చిన ఫిర్యాదులపై సమగ్రంగా కలెక్టర్ కు వివరించారు. ఈ కార్యక్రమంలో డిఆర్డీవో నర్సింహులు, ఆర్డీవో నవీన్, ఆర్టీసీ అధికారి వహీద్, సీనియర్ సిటిజన్ ఫోరం అధ్యక్షుడు జగపతిరావు, తదితరులు పాల్గొన్నారు.



# ఆకాశమే హద్దు.. అవకాశం వదలొద్దు

**చదువుతో పాటు క్రీడల్లో రాణించాలి**

**పేటలో సీఎం కప్ టార్చ్ ర్యాలీ**

**డీఎస్పీ, ఏఎంసీ చైర్మన్**

నారాయణపేట,అక్షిత ప్రతినిధి : విద్యార్థులు చదువు, క్రీడలకు సమాన ప్రాధాన్యత ఇచ్చి ఆకాశమే హద్దుగా ముందుకు సాగాలని నారాయణపేట డీఎస్పీ నల్లపు లింగయ్య సూచించారు.తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ ఆధ్వర్యంలో నిర్వహించనున్న సీఎం కప్ 2025-26 క్రీడా పోటీల సందర్భంగా రాష్ట్ర క్రీడా శాఖ మంత్రి డాక్టర్ వాకిటి శ్రీహరి ఆదేశాల మేరకు నారాయణపేట జిల్లా కేంద్రంలోని మినీ స్టేడియంలో బుధవారం ఉదయం సీఎం కప్ టార్చ్ ర్యాలీని స్థానిక మార్కెట్ కమిటీ చైర్మన్ సదా శివ రెడ్డి తో కలిసి జ్యోతి వెలిగించి ప్రారంభించారు.ఈ సందర్భంగా డీఎస్పీ మాట్లాడుతూ.. విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించాలని,చదువుకు కూడా చాలా ప్రాధాన్యత ఇవ్వాలని తెలిపారు.గ్రామీణ ప్రాంతాల్లో ఉండే క్రీడాకారుల ప్రతిభను వెలికితీసి వారిని అంతర్జాతీయ స్థాయిలో పాల్గొనేలా చేయడమే లక్ష్యంగా సీఎం కప్ క్రీడా పోటీలను నిర్వహించడం జరుగుతుందన్నారు.ఈ అవకాశాన్ని క్రీడాకారులు సద్వినియోగం చేసుకుని క్రీడల్లో రాణించి ఈ ప్రాంతానికి పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని కోరారు. కాగా సీఎం కప్ టార్చ్ ర్యాలీ మినీ స్టేడియం నుంచి సత్య నారాయణ చౌరస్తా,పాత బస్టాండ్ సెంటర్ చౌక్ మీదుగా దామరగిద్ద కు చేరుకుంది.ఈ కార్యక్రమంలో జిల్లా యువజన క్రీడల శాఖ అధికారి వెంకటేష్



శెట్టి,మార్కెట్ కమిటి డైరెక్టర్ శరణప్ప,ఎస్ ఐ వెంకటేశ్వర్లు, పీడీ గొడుగు నర్సిములు, వ్యాయామ ఉపాధ్యాయులు సాయి,అనంత సేన,బాల్ రాజ్,రమణ,రత్నయ్య,అక్తర్ పాషా, మైనార్టీ గురుకుల కళాశాల,బీసీ బాలికల జూనియర్ కళాశాల,స్థానిక క్రికెట్ అకాడమీ క్రికెటర్లు, సీనియర్ క్రీడాకారులు, క్రీడాభిమానులు పాల్గొన్నారు.

# సంక్రాంతి కానుకగా కొత్త పీఆర్సీ అమలు చేయాలి

**రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు లయన్ అశ్విని చంద్రశేఖర్**

**పి ఆర్ టి యు ఎస్ క్యాలెండర్ ఆవిష్కరణ**

దేవరకద్ర, అక్షిత న్యూస్: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగ, ఉపాధ్యాయులకు కొత్త పీఆర్సీ నివేదికను సత్వరమే ప్రకటించి అమలు చేయాలని పి ఆర్ టి యు టి ఎస్ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు లయన్ అశ్విని చంద్రశేఖర్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. లక్ష్మీపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల హెచ్ యం కెకె శ్రీనివాస్, పి ఆర్ టి యు టి ఎస్ దేవరకద్ర మండల శాఖ మహిళా కార్యదర్శి ప్రాథమిక పాఠశాల హెచ్ యం ఎస్.కల్పన లతో కలిసి బుధవారం లక్ష్మీపల్లి ప్రాథమిక , ఉన్నత పాఠశాలల్లో పి ఆర్ టి యు టి ఎస్ ఆధ్వర్యంలో రూపొందించిన నూతన సంవత్సరం - 2026 కు సంబంధించి గోడ, టేబుల్ క్యాలెండర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పి ఆర్ టి యు టి ఎస్ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు లయన్ అశ్విని చంద్రశేఖర్ మాట్లాడుతూ ఉద్యోగ, ఉపాధ్యాయుల వేతన స్థిరీకరణకు సంబంధించి పిఆర్సీ కమిటీని ఏర్పాటు చేసి రెండున్నర ఏళ్ళు గడిచినా పిఆర్సీ అమలు చేయక పోవడం, పెండింగ్ లో ఉన్న



అయిదు విడతల కరవు భత్యాలను( డి ఏ) సైతం ప్రకటించని కారణంగా ఉద్యోగ, ఉపాధ్యాయులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. దీర్ఘకాలికంగా పెండింగ్ లో ఉన్న జి పి ఎఫ్ లోన్లు, పార్ట్ ఫైనల్స్, టి ఎస్ జి ఎల్ ఐ, సరెండర్, మెడికల్ బిల్లులను తక్షమే మంజూరు చేయాలని చంద్రశేఖర్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఉద్యోగ విరమణ చేసిన ఉద్యోగ, ఉపాధ్యాయుల పెన్షనరీ బెనిఫిట్స్ బిల్లులను వెంటనే మంజూరు చేయాలని కోరారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన కుటుంబ సమగ్ర సర్వే కు సంబంధించి విధులు నిర్వహించిన ఉద్యోగ, ఉపాధ్యాయులకు రెమ్యునరేషన్ ను సత్వరమే అందజేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పి ఆర్ టి యు టి ఎస్ దేవరకద్ర మండల శాఖ మాజీ ప్రధాన కార్యదర్శి దోమ శంకర్, ఉన్నత, ప్రాథమిక పాఠశాలల హెచ్ యం లు , కెకె శ్రీనివాస్, ఎస్.కల్పన, ఉపాధ్యాయులు మురళీ ధర్, మదన్ మోహన్, కావాలి సుజాత తదితరులు పాల్గొన్నారు.

# చివరి దశకు ధాన్యం కొనుగోళ్లు

### అదనపు కలెక్టర్ రెవెన్యూ ఎన్ ఖీమ్య నాయక్



**వనపర్తి, అక్షిత ప్రతినిధి :** వనపర్తి జిల్లాలో వానకాలం వరి కొనుగోలు దాదాపు చివరిదశకు వచ్చినందున ఇప్పటికే కొనుగోలు పూర్తి అయిన కేంద్రాలను మూసివేసి ఎక్కడైతే ధ్యానం రానున్న చోట నిబంధనల ప్రకారం కొనుగోలు ప్రక్రియ కొనసాగించనున్నట్లు అదనపు కలెక్టర్ రెవెన్యూ ఎన్ ఖీమ్య నాయక్ తెలిపారు. బుధవారం వరి కొనుగోలు పై రాష్ట్ర పౌర సరఫరాల శాఖ కమిషనర్ స్టీఫెన్ రవీంద్ర అదనపు కలెక్టర్లు, సివిల్ సప్లై అధికారులతో నిర్వహించిన కొనుగోలు వీడియో కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్ ఎన్ ఐ.సి నుండి పాల్గొన్నారు. జిల్లాలో వానకాలం ధాన్యం కొనుగోలు ప్రక్రియ చివరి దశకు చేరుకుందని, ఇంకా ఎక్కడైనా ధాన్యం ఉంటే నిబంధనల




ప్రకారం కొనుగోలు చేయడం జరుగుతుందన్నారు. కొనుగోలు ప్రక్రియ పూర్తి అయిన వాటిని మూసివేయించడం జరుగుతుందన్నారు. పౌరసరఫరాల కమిషనర్ స్టీఫెన్ రవీంద్ర మాట్లాడుతూ బంగ్లాదేశ్ తో సమస్యలు ఉత్పన్నం అయినందున జనపనార దిగుమతి తగ్గి గన్ని బ్యాగుల ఉత్పత్తి పై ప్రభావం పడే అవకాశం ఉందన్నారు. అందువల్ల రబీ సీజన్ లో సమస్యలు రాకుండా ఇప్పటికే ఇచ్చిన గన్ని బ్యాగులు కొనుగోలు కేంద్రాల నుండి, రైస్ మిల్లర్ల నుండి వాపస్ తీసుకోవాలని సూచించారు. అన్ని బ్యాగులు తెచ్చి గోదాముల్లో భద్రపరచాలని ఆదేశించారు. సి.యం.ఆర్ బియ్యం ఇవ్వని మిల్లుల పై ఒత్తిడి తెచ్చి బియ్యం ఇచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. వడ్లు అమ్మిన రైతులకు ఎప్పటికప్పుడు వారి ఖాతాలో డబ్బులు జమ చేసే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. జిల్లా పౌర సరఫరాల అధికారి కాశి విశ్వనాథ్, డి.యం. జగన్మోహన్, కోఆపరేటివ్ అధికారి బి. రాణి, తదితరులు పాల్గొన్నారు.

# బీసీ సబ్ ప్లాన్ నిధులు వెంటనే అమలు చేయాలి

### టీఆర్పీ మండల అధ్యక్షులు అల్లెపు ప్రశాంత్

**జనవరి 7 అక్షిత ప్రతినిధి:** తెలంగాణ రాజ్యాధికారం పార్టీ సెంట్రల్ కమిటీ ఆదేశాల మేరకు బుధవారం రోజున మండల అధ్యక్షులు అల్లపు ప్రశాంత్ ఆధ్వర్యంలో స్థానిక తహసిల్దార్ కార్యాలయంలో నాయబ్ తహసిల్దార్‌కు వినతిపత్రం అందజేశారు.

ఈ సందర్భంగా తెలంగాణ రాజ్యాధికారం పార్టీ మండల అధ్యక్షుడు అల్లపు ప్రశాంత్ మాట్లాడుతూ, బీసీ సబ్ ప్లాన్ నిధులను ప్రభుత్వం ఎందుకు అమలు చేయడం లేదని ప్రశ్నించారు. బీసీల అభివృద్ధి కోసం ప్రత్యేకంగా కేటాయించిన బీసీ సబ్ ప్లాన్ నిధులను రాష్ట్ర ప్రభుత్వం తప్పుదోవ పట్టిస్తున్నదని ఆరోపించారు.



బీసీ సబ్ ప్లాన్ నిధులు సక్రమంగా అమలు కాకపోవడం వల్ల బీసీ వర్గాలు అభివృద్ధిలో తీవ్రంగా వెనుకబడుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే బీసీ సబ్ ప్లాన్ నిధులను పూర్తిస్థాయిలో కేటాయించి బీసీల సామాజిక ఆర్థిక అభివృద్ధికి ప్రభుత్వం తోడ్పడాలని డిమాండ్ చేశారు.

లేనియెడల రాష్ట్రవ్యాప్తంగా తెలంగాణ రాజ్యాధికారం పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమాన్ని ఉవ్వెత్తున నిర్వహించి, బీసీల హక్కులను సాధించుకుంటామని హెచ్చరించారు. ఈ విషయమై రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి కస్తూరి తిరుపతి రమేష్ చందు రత్నాకర్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

# నాంపల్లిని రెవెన్యూ డివిజన్ చేస్తా అని మాట ఇచ్చి మరిచిపోయిన ఎమ్మెల్యే

### బీజేవైఎం రాష్ట్ర నాయకులు పానగంటి మహేష్ గౌడ్

**నాంపల్లి, అక్షిత న్యూస్:** పాత తాలూకా అయినా నాంపల్లి మండల కేంద్రంనీ రెవెన్యూ డివిజన్ చేసి బస్ డిపో ఏర్పాటు చేయాలి అని బీజేవైఎం రాష్ట్ర నాయకులు పానగంటి మహేష్ గౌడ్ అన్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉమ్మడి నల్గొండ జిల్లాలో1982లో పూర్వ తాలూకా కేంద్రమైన నాంపల్లి అన్ని రంగాలలో అభివృద్ధి చెందాలంటే నాంపల్లి రెవెన్యూ డివిజన్ చెయ్యాలని గతంలో నాంపల్లి రెవెన్యూ డివిజన్ సాధన సమితి ఆధ్వర్యంలో 27 రోజులపాటు రిలే నిరాహార దీక్షలు చేసినప్పుడు మునుగోడు ఉప ఎన్నికలలో ప్రస్తుత ఎమ్మెల్యే



కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి నాంపల్లి ని రెవిన్యూ డివిజన్ గా చేస్తానని మాట ఇచ్చి రెండు సంవత్సరాలు దాటినప్పటికీ ఎలాంటి నిర్ణయాలు తీసుకోకపోవడంతో సిగ్గుచేటు అని అన్నారు. అన్ని అర్హతలు ఉన్న నాంపల్లిని ప్రస్తుతం శాసనసభ సమావేశాలలో నాంపల్లి రెవిన్యూ డివిజన్ ప్రకటించి మండల ప్రజలకి ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలని డిమాండ్ చేశారు. లేనియెడల మళ్లీ నాంపల్లి రెవెన్యూ డివిజన్ సాధన సమితితో మాట్లాడి ఉద్యమాన్ని ప్రారంభిస్తామని ఆయన అన్నారు.

# నేడు మహబూబ్ నగర్ లో సి.ఎం.కప్ ర్యాలీ

**మహబూబ్ నగర్, అక్షిత ప్రతినిధి** నేడు మహబూబ్ నగర్ జిల్లా కేంద్రం లో సి.ఎం.కప్ 2025 ర్యాలీ నిర్వహిస్తున్నట్లు జిల్లా క్రీడలు,యువజన అధికారి శ్రీనివాస్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ ర్యాలీ ఉదయం 8.30 గంటలకు ప్రధాన స్టేడియం గ్రౌండ్ నుండి డైట్ కళాశాల,మెట్టు గూడ వరకు వరకు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.స్థానిక శాసన సభ్యులు,కలెక్టర్,ప్రజా ప్రతినిధులు పాల్గొని ర్యాలీని ప్రారంభిస్తారని ఆయన తెలిపారు ఈ ర్యాలీ ల విద్యార్థులు,యువజన సంఘాలు,వివిధ శాఖల అధికారులు,ఉద్యోగులు, విద్యార్థులు హాజరై విజయవంతం చేయాలని ఆయన ఈ ప్రకటన లో పేర్కొన్నారు

# మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి చేతుల మీదుగా క్యాలెండర్ ఆవిష్కరణ....



**గరిడేపల్లి అక్షిత ప్రతినిధి...** రాష్ట్ర భారీ నీటిపారుదల మరియు పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి చేతుల మీదుగా కాంగ్రెస్ పార్టీ నూతన క్యాలెండర్ను ఆవిష్కరించారు ఈ సందర్భంగా రాయినిగూడెం సర్పంచ్ గుండు రామాంజి గౌడ్ మాట్లాడుతూ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సహకారంతో గ్రామాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తానని అన్నారు ప్రభుత్వం ప్రవేశపెట్టే సంక్షేమ పథకాలను గడపగడపకు తీసుకెళ్తూ కాంగ్రెస్ పార్టీ ని బలోపేతం చేసేందుకు కృషి చేస్తానని అన్నారు ఈ కార్యక్రమంలో సూర్యాపేట జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గుడికాటి నరసయ్య మాజీ ఎంపీటీసీ సందీప్ మాజీ సర్పంచ్ కడప దేవధానం గుండు అశోక్ పేరా బోయిన వెంకటేశ్వర్లు లింగేశ్వరరావు మరియు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు..

# లైన్స్ క్లబ్ వారిచే 200 మందికి అన్నదానం

### సత్తుపల్లి లయన్స్ ఆధ్వర్యంలో అంగర్ సర్వీస్

### 11 రోజులపాటు పేదలకు ఉచిత అన్నదానం



**సత్తుపల్లి, అక్షిత న్యూస్:** హంగర్ సర్వీస్ లో భాగంగా బుధవారం సత్తుపల్లిలో 200 మంది (మధ్యాహ్న భోజనం ) నిరుపేదలకు అన్నదానం చేశారు. తపాలా శాఖ ఏరియా మేనేజర్ రాజేష్,విశ్వశాంతి విద్యాలయం కరస్పాండెంట్ పసుపులేటి నాగేశ్వరరావు అన్నదాన కార్యక్రమం ప్రారంభించారు. సత్తుపల్లి లైన్స్ క్లబ్ అధ్యక్షుడు గోగడ రమేష్ మాట్లాడుతూ సత్తుపల్లిలో 11 రోజులు పాటు ఈ కార్యక్రమం కొనసాగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో క్లబ్ నిర్వాహకులు మందపాటి ప్రభాకర్ రెడ్డి ,కొత్తూరు ప్రభాకర్ రావు,చల్లగుండ్ల అప్పారావు,తోట రమేష్ ,పెనుగొండ రమేష్ , మందపాటి చెన్నారెడ్డి,షేక్ ఇబ్రహీం వలి,మిద్దె శ్రీను,గార్లపాటి సత్యనారాయణ , సయ్యద్ వహీద్ , మహ్మద్ అహ్మద్ పాషా ,చావామనోజ్ ,రహమత్ , పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు గాదె చెన్నారావు తదితరులు పాల్గొన్నారు.

## నేడే గంగారం లో విద్యుత్ వినియోగదారుల సదస్సు

**గ్రామ ప్రజలు సద్వినియోగం చేసుకోండి**

**ఏ.డి.ఈ ప్రసాద్ బాబు వినతి**



సత్తుపల్లి, అక్షిత న్యూస్: నేడు గంగారం గ్రామంలో విద్యుత్ వినియోగదారుల సదస్సును గురువారం రోజున ఏర్పాటు చేయుచున్నారు కాబట్టి, ఈ అవకాశాన్ని విద్యుత్ వినియోగదారులు సద్వినియోగం చేసుకోవాలని ఏ.డి.ఈ ప్రసాద్ బాబు బుధవారం తెలియజేశారు. గంగారం గ్రామంలో33/11 కె.వి సబ్ స్టేషన్ నందు సిజిఆర్ఎఫ్ 1 చైర్ పర్సన్ వేణుగోపాల చారి ఆదేశాల మేరకు సబ్ స్టేషన్ కార్యాలయం నందు గురువారం విద్యుత్ వినియోగదారుల కోర్టు ఏర్పాటు చేయుచున్నామని, విద్యుత్ వినియోగదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలియజేశారు. వినియోగదారులు ఉదయం 10:30 గంటల నుండి మధ్యాహ్నం 01:00 వరకు ఫిర్యాదులు స్వీకరిస్తారని చైర్ పర్సన్ తెలిపారు. దీనిలో విద్యుత్ పునరుద్ధరణ, కాలిపోయిన ట్రాన్స్ఫార్మర్లు మార్చడం, ఓల్టేజి హెచ్చు తగ్గుదల, డిస్ట్రిబ్యూటర్లో సిస్టం పెంపుదల, లోపాలు ఉన్న మీటర్లు మార్చటం, నూతన సర్వీసులు మంజూరు, అదనపు లోడ్ క్రమబద్ధీకరణ, సర్వీసులు పేరు మార్పు, వాడకానిగల అధిక మొత్తంలో బిల్లులు, కేటగిరి మార్పు,సర్వీస్ రద్దు, మొదలగు వాటికి సంబంధించిన,విద్యుత్ వినియోగదారులు రాతపూర్వకంగా తమ ఫిర్యాదులు అందించవచ్చు అని తెలిపారు. కావున టి జి ఎన్ పి డి సి ఎల్ విద్యుత్ వినియోగదారులు,ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఎన్ వి వేణుగోపాల చారి సెల్ నెంబర్ 871248 131, కే. రమేష్ మెంబర్ టెక్నికల్ 871 2481314,ఎన్ దేవేందర్ నెంబర్ ఫైనాన్స్ 871248 1316 ఎం.రామారావు ఇండిపెండెంట్ నెంబర్ 8712481485 మొదలగు నెంబర్లను సంప్రదించవచ్చని కోరారు. ఈ విద్యుత్ వినియోగదారుల సదస్సు వల్ల సమస్యలు వెంటనే పరిష్కారం అవుతాయని, ప్రతి ఒక్కరు ఈ వినియోగదారుల సదస్సును వినియోగించుకొని,లబ్ధి పొందాలని ప్రసాద్ బాబు తెలియజేశారు.

## మూడుచింతలపల్లిలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ప్రారంభం

**పార్టీ బలోపేతానికి ప్రతి కార్యకర్త కృషి చేయాలి**

**డీసీసీ అధ్యక్షులు వజ్రేష్ యాదవ్**



మేడ్చల్, అక్షిత ప్రతినిధి : కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి ప్రతి కార్యకర్త సమిష్టిగా కృషి చేయాల్సిన అవసరం ఉందని మేడ్చల్ డీసీసీ అధ్యక్షులు తోటకూర వజ్రేష్ యాదవ్ అన్నారు. బుధవారం మూడు చింతలపల్లి మున్సిపాలిటీ పరిధిలో మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దోసకాయల వెంకటేష్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ నూతన కార్యాలయ ప్రారంభోత్సవం జరిగింది. ఈ సందర్భంగా వజ్రేష్ యాదవ్ మాట్లాడుతూ పార్టీ బలోపేతానికి ప్రతి కార్యకర్త సమిష్టిగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. ప్రజల సమస్యల పరిష్కారమే కాంగ్రెస్ పార్టీ ప్రధాన లక్ష్యమని, గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో పార్టీ కార్యకలాపాలను మరింత విస్తరించాల్సిన అవసరం ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ అధికార ప్రతినిధి సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి, రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు నక్క ప్రభాకర్ గౌడ్, టీపీసీసీ జనరల్ సెక్రెటరీ పీసరి మైపాల్ రెడ్డి, మేడ్చల్ జిల్లా ఆర్టీఏ నెంబర్ భీమిడి జైపాల్ రెడ్డి, మేడ్చల్ జిల్లా మార్కెట్ కమిటీ చైర్మన్ బొమ్మలపల్లి నర్సింలు యాదవ్, మేడ్చల్ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బొంగుసూరు శ్రీనివాస్ రెడ్డి, నాయకులు గోనె మహేందర్ రెడ్డి, బాలకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

# నో హెల్మెట్.. నో ఎంట్రీ టు కలెక్టరేట్

**ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ తప్పక ధరించాలి**

**రెవెన్యూ అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్**



మహబూబ్ నగర్, అక్షిత ప్రతినిధి: ఇకపై ద్విచక్ర వాహన దారులు హెల్మెట్ ధరించకుండా జిల్లా కలెక్టర్ కార్యాలయం లోనికి ప్రవేశం లేదు. ఈ మేరకు జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి నిర్ణయం మేరకు కలెక్టరేట్ లోకి హెల్మెట్ లేకుండా లోనికి ప్రవేశించే ద్విచక్ర వాహనదారులను గత రెండు రోజులుగా అనుమతించడం లేదు.రెవెన్యూ అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్ కలెక్టరేట్ ప్రవేశ ద్వారం వద్ద రవాణా శాఖ సిబ్బంది తో కలిసి పర్యవేక్షణ చేశారు. ఈ సందర్భంగా ఆయన



మాట్లాడుతూ జనవరి 1 నుండి 31 వరకు రోడ్డు భద్రతా మాసోత్సవాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ నియమాలు పాటింపు,రోడ్డు భద్రత పై అవగాహన కలిగించేందుకు రవాణా శాఖ ఆధ్వర్యంలో వివిధ కార్యక్రమాలను చేపట్టినట్లు తెలిపారు.

రోడ్డు ప్రమాదాలలో హెల్మెట్ లేని కారణంగా తలకు ప్రమాదం సంభవించి అనేక మంది తమ ప్రాణాలు కోల్పోతున్నారని, ప్రతి ద్విచక్ర వాహనదారుడు హెల్మెట్ తప్పక ధరించాలని,హెల్మెట్ ధరించడం వలన ప్రాణాలకు రక్షణగా ఉంటుందని తెలిపారు.కలెక్టరేట్ కు ద్విచక్ర వాహనంపై వచ్చే అధికారులు,ఉద్యోగులు,ప్రజలు తప్పక హెల్మెట్ ధరించి రావాలని ,అదే విధంగా నాలుగు చక్రాల వాహన దారులు సీట్ బెల్ట్ ధరించాలని కోరారు..కలెక్టర్ కార్యాలయం లో పని చేసే ఉద్యోగులు,సిబ్బంది అందరికీ ఆదర్శంగా ఉండాలని,ట్రాఫిక్ నియమాలు పాటించాలని సూచించారు. రెవెన్యూ అదనపు కలెక్టర్ తో పాటు జిల్లా రవాణా అధికారి రఘు, కలెక్టరేట్ పరిపాలన అధికారి సువర్ణ రాజ్,మోటార్ వెహికిల్ ఇన్స్పెక్టర్ వాసుదేవరావు,ఆర్.టి. ఏ సభ్యులు సలీం, రవాణా శాఖ,కలెక్టరేట్ సిబ్బంది ఉన్నారు.

## ఏబీవీపీ రాష్ట్ర అధ్యక్షులుగా డాక్టర్ రావుల కృష్ణ...

**సూర్యాపేట జిల్లా వాసి ఎన్నిక కావడం పట్ల హర్షం....**



సూర్యాపేట , అక్షిత ప్రతినిధి : హైదరాబాద్ ప్రాంతంలోని శంషాబాద్ లో జనవరి 3 నుండి 5 వరకు జరిగిన ఎబివిపి 44వ రాష్ట్ర మహాసభల్లో ఎబివిపి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులుగా డాక్టర్ రావుల కృష్ణ ఎన్నికయ్యారు. సూర్యాపేట జిల్లా పాలకవీడు మండలం మూసి ఒడ్డు సింగారం గ్రామానికి చెందిన డాక్టర్ రావుల కృష్ణ అతి సామాన్య కుటుంబంలో జన్మించారు.చిన్నతనం నుంచే నాయకత్వ లక్షణాలు కలిగి సాంఘిక సంక్షేమ హాస్టల్లో ఉంటూ దామరచర్ల లోని జడ్పీహెచ్ఎస్ ప్రాథమిక ఉన్నత పాఠశాలలో చదువుకుంటూ ఆనాటి హాస్టల్స్ స్థితిగతులపై, విద్యార్థుల సమస్యలపై ప్రశ్నిస్తూ విద్యార్థుల్లో చైతన్యం కలిగించారు.గ్రామంలో నవభారత యూత్ ఆధ్వర్యంలో అనేక సేవా కార్యక్రమాలు చేపట్టారు.కెవిఎమ్ డిగ్రీ కళాశాల విద్యార్థి నాయకుడిగా, కాకతీయ విశ్వవిద్యాలయం విద్యార్థి నాయకుడిగా విద్యా రంగ సమస్యల పట్ల మరియు రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న విద్యార్థి వ్యతిరేక విధానాల పట్ల అనేక ఉద్యమాలు నిర్వహించడమే కాదు జైలు జీవితం కూడా గడిపారు.అంతేకాక తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఉద్యమంలో చురుగ్గా పాల్గొన్నారు.అతి సామాన్య కార్యకర్తగా ప్రారంభమైన ఆయన జీవితం నేడు అసమాన్య నాయకునిగా తెలంగాణ ప్రాంత ఏబీవీపీ రాష్ట్ర అధ్యక్షులుగా ఎన్నిక కావడం పట్ల గ్రామంలో పెద్ద ఎత్తున సంబరాలు మిన్నంటాయి.ఈ సందర్భంగా డాక్టర్ రావుల కృష్ణను అభినందిస్తూ గ్రామంలోని పెద్దలు, ప్రజాప్రతినిధులు యువకులు సైతం ఆనంద ఉత్సవాలను జరుపుకున్నారు.

## రోడ్డు భద్రత నియమాలను పాటించాలి

**జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి మరియు సీనియర్ సివిల్ జడ్జ్ వి. రజని**




వనపర్తి, అక్షిత ప్రతినిధి : రోడ్డు భద్రత నియమాలను పాటించాలి అని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి వి. రజని అన్నారు. బుధవారం వనపర్తి జిల్లా పెబ్బేరులోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మరియు బాలికల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో విద్యార్థులకు రోడ్ భద్రత వారోత్సవాలలో మరియు నేషనల్ యూత్ డే వారోత్సవాలలో భాగంగా మోటార్ వెహికల్ యాక్ట్ మరియు డ్రగ్స్ నివారణ మరియు చట్టాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సులో జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి మాట్లాడుతూ వాహనదారులు రహదారులపై సూచించిన రోడ్డు భద్రత గుర్తులను అనుకరించి వాహనాలు నడపడం వలన ప్రమాదాలను తగ్గించవచ్చని తెలియజేశారు. ద్విచక్ర వాహనదారులు కచ్చితంగా హెల్మెట్ ను ధరించి వాహనాలు నడపాలని సూచించారు. విద్యార్థులతో మత్తు పదార్థాలకు దూరంగా ఉంటాము అని 18 సంవత్సరాలు దాటిన తరవాత వాహనాలు నడుపుతామని ప్రతిజ్ఞ చేయించారు. అదేవిధంగా జిల్లా న్యాయ సేవాధికర సంస్థ కార్యదర్శి ఆదేశాల మేరకు వనపర్తి జిల్లా జువైనల్ జస్టిస్ బోర్డులో మోటార్ వెహికల్ యాక్ట్ మరియు ట్రాఫిక్ రూల్స్ పై అవగాహన కల్పించడం జరిగింది. కార్యక్రమాలలో జూనియర్ సివిల్ జడ్జ్ అశ్విని, మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ సైదులు, పబ్లిక్ ప్రాసిక్యూటర్ రాజేష్, సైకియాట్రిస్ట్ పుష్పలత, పానల్ లాయర్ పుష్పలత, పాఠశాల ప్రధానోపాధ్యాయులు విష్ణువర్ధన్ రావు, పానెల్ లాయర్స్ శిరీష్ చంద్ర, న్యాయవాది బాల నాగయ్య, జేజేబి మెంబర్ గిరిజ మరియు పారా లీగల్ వాలంటీర్ శ్రీనివాస్ పాల్గొన్నారు.